తెలంగాణ శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 174 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 29 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే
# ఉద్యోగాల నుంచి తొలగిస్తాం:



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్

- గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై రేవంత్ ఆగ్రహం
- పాఠశాలలు, గురుకులాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం
- పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్

**శాసనసభ / హైదరాబాద్ :** గురుకుల పాఠశాలల వసతి గృహాల్లో తరచుగా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటు చేసుకుంటుండటంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, గురుకులాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని అన్నారు.విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం చెప్పారు. పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను కూడా పెంచామని తెలిపారు.విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు.పదేపదే హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించే కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ అన్నారు. బాధ్యులపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలని ఆదేశించారు.

## అన్నదాతలకు ఈ నెల 30న
# ఖాతాల్లోకి డబ్బులు





- రుణమాఫీ కానివారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న మంత్రి తుమ్మల
- ఈ నెల 30న 'రైతు పండుగ' వేదికగా రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టం

3లో

## కేటీఆర్ దిలావర్‌పూర్‌కు రండి
# అక్కడే తేలుద్దాం

- ఇథనాల్ పరిశ్రమకు అన్ని అనుమతులు కేసీఆర్, కేటీఆరే ఇచ్చారన్న మంత్రి సీతక్క
- అనుమతులిచ్చే సమయానికి ఇథనాల్ కంపెనీ డైరెక్టర్‌గా తలసాని సాయి ఉన్నారని ఆరోపణ



**శాసనసభ / హైదరాబాద్ :** దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమకు అన్ని అనుమతులు కేసీఆర్, కేటీఆరే ఇచ్చారని మంత్రి సీతక్క తెలిపారు. అనుమతులిచ్చే సమయానికి ఇథనాల్ కంపెనీ డైరెక్టర్‌గా తలసాని సాయి ఉన్నారన్న ఆమె ఆ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ కుమారుడు ఉన్నారన్నారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని సీతక్క వెల్లడించారు.గతంలో గ్రామసభ నిర్వహించకుండానే అనుమతులిచ్చారన్న మంత్రి బీఆర్ఎస్ నాయకులు తప్పు చేసి రెచ్చగొట్టి విధ్వంసాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

3

## ఇథనాల్ కంపెనీలో
# మాకు వాటాలు లేవు..
## నిరూపిస్తే వాళ్లకే రాసిస్తా

**శాసనసభ / హైదరాబాద్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి,తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




3

మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని,

## ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ మన్మోహన్..
# సుప్రీం జడ్జిగా సిఫార్సు!

**ఢిల్లీ / శాసనసభ :** ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవికి కొలీజియం సిఫార్సు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 29న మన్మోహన్ ఢిల్లీ హైకోర్టు 32వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకముందు నవంబర్ 9, 2023న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.తాజాగా సుప్రీంకోర్టు కొలీజియం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్‌ను అత్యున్నత న్యాయస్థానానికి పదోన్నతి కల్పించేందుకు ఆయన పేరును



కేంద్రానికి సిఫారసు చేసినట్లు సమాచారం. సుప్రీంకోర్టు వర్గాల ప్రకారం..భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కొలీజియం ఇటీవల

మిగతా »»3లో

## గాంధీ కుటుంబం కొత్త శకం
# ఒకేసారి ఎంపీలుగా ముగ్గురు..!
## లోక్ సభలో రచ్చే..



3లో

## ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులా ?
# బడిపిల్లలకు బాసటగా నిలిస్తే
# అరెస్ట్ చేస్తారా ?

- విద్యార్థి నాయకులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- అరెస్టు చేసి ఇప్పటికీ తమ విద్యార్థి నాయకుల జాడ చెప్పకుండా రాత్రంతా తిప్పుతారా
- విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతారా




**శాసనసభ / హైదరాబాద్ :** బడి పిల్లలకు బాసటగా నిలిచిన బీఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

మిగతా »»3లో

## నాగార్జున వేసిన
# పరువు నష్టం కేసులో
## కొండా సురేఖకు కోర్టు సమన్లు

- కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పరువు నష్టం దావా



- నాగార్జున వేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న నాంపల్లి కోర్టు
- డిసెంబర్ 12న విచారణకు హాజరు కావాలని మంత్రికి ఆదేశం

»»3లో

## మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు..
# మూసీ పేరుతో చేసిన రియల్ ఎస్టేట్‌కు వ్యతిరేకం

- చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా..ఇండ్లు కూల్చేశారని..
- కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు.
- 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు.



ప్రజలు,పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు.సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు.వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు.హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు.

మిగతా »»3లో

## ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణ
# స్వీకారం చేసిన
## హేమంత్ సోరెన్

3లో



## గురుకులాలు,ఆసుపత్రుల్లో
## ఆహార నాణ్యతను పరిశీలించేందుకు
# టాస్క్‌ఫోర్స్

- ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలనూ తేల్చనున్న టాస్క్‌ఫోర్స్
- పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశాలు
- ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని స్పష్టీకరణ

మిగతా »»3లో

## మైనారిటీల భద్రత.. బంగ్లాదేశ్ ప్రభుత్వం బాధ్యత: కేంద్ర మంత్రి



శాసనసభ / డెస్క్ : మైనార్టీలను రక్షించడం బంగ్లాదేశ్ ప్రభుత్వ బాధ్యత అని భారత విదేశాంగ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ అన్నారు. ఆ దేశంలో కొంతకాలంగా హిందువులపై జరుగుతోన్న దాడుల వ్యవహారంపై ఆయన పార్లమెంట్ లో స్పందించారు.బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును ఢాకా పోలీసులు అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజా స్పందన వచ్చింది.బంగ్లాదేశ్ పరిణామాలపై పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ.. "అక్కడ హిందూ దేవాలయాలను అపవిత్రం చేయడం వంటి కొన్ని ఘటనలు వెలుగుచూశాయి. ఢాకాలోని తంతిబజార్‌లో ఏర్పాటు చేసిన పూజా మండపంపై దాడి, జేశోరేశ్వరి కాళీమాత ఆలయంలో కిరీటం చోరీ గురించి భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసింది. హిందువులు, మైనార్టీలకు పరిరక్షణ కల్పించాలని బంగ్లా ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరాం. మైనారిటీలు సహా పౌరులందరిని రక్షించే బాధ్యత ఆ దేశ ప్రభుత్వంపై ఉంది" అని వెల్లడించారు.ఇదిలా ఉంటే.. ఈరోజు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీ ని కలిశారు. పొరుగుదేశంలోని పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బంగ్లాదేశ్‌తో పాటు పొరుగుదేశాలతో భారత్ సంబంధాలపై శుక్రవారం జైశంకర్ పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే.. ఇస్కాన్ పై నిషేధించేందుకు బంగ్లాదేశ్‌లోని ఢాకా హైకోర్టు నిరాకరించింది. ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో హిందూ సంస్థ కార్యకలాపాలపై నిషేధం విధించాలన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. అయితే, దేశంలో ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## సుప్రీంకోర్టుకు చేరిన "సంభాల్ జామా మసీద్" వివాదం..



శాసనసభ / హైదరాబాద్ : ఉత్తర్ ప్రదేశ్ మొరాదాబాద్ సంభాల్ నగరంలో జామా మసీదు అంశం దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఆదివారం మసీదు సర్వే కోసం వచ్చిన అధికారులు, పోలీసులుపై వేల సంఖ్యలో గుంపు రాళ్ల దాడికి పాల్పడింది.పలు వాహనాలకు నిప్పుపెట్టారు. ఇళ్లను ధ్వంసం చేశారు.ఈ హింసాత్మక ఘటనలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. 20 మంది వరకు పోలీసులు గాయపడ్డారు. ప్రస్తుతం ఈ కేసును ఉత్తర్ ప్రదేశ్ సర్కార్ ఉన్నతస్థాయిలో విచారిస్తోంది. ఇప్పటికే 20కి పైగా నిందితులను అరెస్ట్ చేశారు. మొత్తం 7 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఇదిలా ఉంటే, ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టుకు చేరింది. నవంబర్ 19న లోకల్ కోర్టు ఇచ్చిన సర్వే ఆర్డర్‌కి వ్యతిరేకంగా మసీదు కమిటీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం రేపు ఈ పిటిషన్‌ని విచారించనుంది. మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదు ఒకప్పుడు హరిహర్ మందిరమని హిందూ పక్షం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బాబర్ సమయంలో ఈ ఆలయాన్ని కూల్చి మసీదును నిర్మించినట్లు చారిత్రక గ్రంథాలను ఆధారాలుగా హిందూ పక్షం కోర్టు ముందుంచింది. ఈ నిర్మాణం ప్రస్తావన "బాబర్ నామా", "ఐన ఈ అక్బరీ" వంటి మొఘలులు కాలం నాటి గ్రంథాల్లో పేర్కొనబడిందని హిందూ పక్షం ప్రస్తావించింది.

## జైలు నుంచి విడుదలై గేట్ ముందే డ్యాన్స్ చేసిన ఖైదీ.. వీడియో వైరల్

జైలు నుంచి విడుదలవ్వడమంటే ఏ ఖైదీకైనా సంతోషమే. నాలుగు గోడల మధ్య బందీ అయిపోయే.. కుటుంబానికి దూరమైపోవడం అంటే ఎవరికైనా బాధాకరమే. మొత్తానికి జైలు శిక్ష పూర్తి చేసుకుని చెరసాల నుంచి ఖైదీ బయటకు వచ్చాడు.ఆనందమో.. లేదంటే సంతోషమో.. లేదంటే తన టాలెంట్ చూపించాలనుకున్నాడో.. ఏమో తెలియదు గానీ.. బయటకు రాగానే గేటు ముందే బ్రేక్ డ్యాన్స్ చేశాడు. ఆశ్చర్యం ఏంటంటే.. అతగాడి డ్యాన్సును జైలు సిబ్బంది చూసి ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్‌లో చోటుచేసుకుంది.కన్నౌజ్ ప్రాంతానికి చెందిన శివ.. ఓ దాడి కేసులో ఏడాది జైలు, రూ.1,000 జరిమానా పడింది. అయితే ఎన్జీవో సాయంతో తొమ్మిది నెలలకే జైలు నుంచి శివ విడుదలయ్యాడు. అయితే శివ జైలు నుంచి బయటకు రాగానే.. ఏమనుకున్నాడో తెలియదు గానీ..ఈ డ్యాన్స్‌ను జైలు సిబ్బంది, న్యాయవాది వీక్షించారు. అయితే శివ స్నేహితుడు.. ఈ దృశ్యాలను మొబైల్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత టాలెంట్ పెట్టుకుని.. చిన్న చిన్న తప్పులు కారణంగా జైలు పాలయ్యాడంటూ కామెంట్ చేస్తున్నారు. అతగాడి టాలెంట్‌ను మీరు కూడా చూసేయండి.

## ఈడీ నివేదిక.. అమోయ్‌కుమార్‌పై దర్యాప్తునకు పోలీసు ఉన్నతాధికారులు సిద్ధం



శాసనసభ / హైదరాబాద్ : సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్ హయాంలో రంగారెడ్డి జిల్లాలో జరిగిన భూ కేటాయింపులకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపట్టేందుకు పోలీసు ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని భూదాన్ భూములకు సంబంధించి అక్రమ కేటాయింపులు జరిగాయంటూ తమకు ఫిర్యాదులు అందినట్లు ఈడీ ఇప్పటికే తెలంగాణ డీజీపీకి నివేదిక సమర్పించింది. ఈ వ్యవహారంలోనే గతంలో మహేశ్వరం ఠాణాలో నమోదైన కేసును మూసేశారని, దాన్ని తిరిగి దర్యాప్తు చేయాలని కోరింది.అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్,ఆర్డీవో వెంకటాచారి, తహసీ ల్దారు ఆర్.పి జ్యోతిలను పలు విడతలు గా విచారించి సేకరించిన సమాచారా న్ని డీజీపీకి ఈడీ అధికారులు స్వయంగా కలిసి అందజేశారు. అక్రమ కేటాయింపుల్లో భారీగా డబ్బులు చేతులు మారాయని కొన్ని ఆధారాల నూ ఇచ్చినట్లు తెలిసింది.ఈ నేపథ్యం లో దర్యాప్తులో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై పోలీసులు సమాలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలోనే భూకేటాయింపు లావాదేవీలు జరగడంతో ఆయా ఉదంతాలపై ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు. ఈడీని ఆశ్రయించిన బాధితులతో ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేయాలని కసరత్తు చేస్తున్నారు.

## 'మహా' ఎన్నికలు.. కాంగ్రెస్ అతివిశ్వాసమే ముంచింది..!: శివసేన (యూబీటీ)



శాసనసభ / హైదరాబాద్ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) పరాజయం పాలైన సంగతి తెలిసిందే. దీనిపై అఘాడీలోని కీలక పక్షమైన శివసేన (యూబీటీ) కాంగ్రెస్‌ను నిందించింది. ఆ పార్టీ అతి విశ్వాసం వల్లే విజయం సాధించలేకపోయామంటూ ఆరోపించింది. ఎన్నికల ముందు ఆ పార్టీ వ్యవహరించిన తీరును తప్పు పట్టింది."లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత జరిగిన హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఓటమి పాలైంది. దానికి కారణం కాంగ్రెస్ అతి విశ్వాసమే. ప్రస్తుతం మహారాష్ట్రలోనూ అదే జరిగింది. హస్తం పార్టీ మితిమీరిన విశ్వాసం.. ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించింది. సీట్ల పంపకాల చర్చల సమయంలో ఆ పార్టీ వైఖరి మమ్మల్ని ఎంతో బాధించింది. ఉద్ధవ్ ఠాక్రేను ముందుగానే సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే ఫలితాలు వేరుగా ఉండేవి. కాంగ్రెస్ తీరు ఎంవీఏ అవకాశాలను దెబ్బతీసింది" అని శివసేన (యూబీటీ) సీనియర్ నేత అంబాదాస్ ధన్వే ఆరోపించారు.ఎన్నికలు కచ్చితంగా గెలుస్తామనే అతి విశ్వాసంతో.. ఫలితాలకు ముందే కాంగ్రెస్ సూటు బూటుతో సిద్ధమైందని విమర్శించారు. కాగా.. 288 స్థానాలకు గాను 234 స్థానాలతో మహాయుతి కూటమి ఘన విజయం అందుకుంది. ప్రతిపక్ష ఎంవీఏ 48 సీట్లకే పరిమితమైంది. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మహాయుతి సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే సీఎం పీఠంపై ఎవరిని కూర్చోనున్నారనే అంశం ఆసక్తికరంగా మారింది.

## ఆర్మీలో అవినీతి ఆరోపణలు.. రక్షణమంత్రి, కీలక అధికారులపై చైనా కొరడా



శాసనసభ / డెస్క్ : చైనా లో ఉన్నతస్థాయి మిలిటరీ అధికారి పై ప్రభుత్వం విచారణ చేస్తోంది. ఈ విషయాన్ని డ్రాగన్ రక్షణశాఖ గురువారం వెల్లడించింది.ఆ ఆధికారి పేరు మియావొ లి. ఆయన పొలిటికల్ వర్క్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఈ మిలిటరీ కమిషన్.. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తోంది.గత ఏడాది నుంచి అవినీతి ఆరోపణలపై పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ లో విస్తృత స్థాయి విచారణ జరుగుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రక్షణ మంత్రి డాంగ్ జున్‌ను ప్రశ్నించారు. ఇప్పటివరకు దాదాపు 9 మంది జనరల్స్, కొందరు రక్షణ రంగ ఎగ్జిక్యూటివ్‌లను నేషనల్ లెజిస్లేటివ్ బాడీ నుంచి తొలగించారని అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే మియావొపై విచారణ జరుగుతోంది.పీఎల్‌ఏ నౌకాదళ మాజీ చీఫ్ డాంగ్.. 2023 డిసెంబర్‌లో రక్షణ మంత్రిగా నియమితులయ్యారు. అంతకుముందు లీ షాంగ్‌ఫూ రక్షణమంత్రిగా ఉన్నారు. ఆయన కొన్ని నెలలపాటు కనిపించకుండా పోయారు. తర్వాత ఆయన్ను పదవి నుంచి తొలగించడంతో డాంగ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దం క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్ దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక మంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు.ఇదిలా ఉంటే.. తన విధానాలను నిరసించే వారిపైనా చైనా సర్కార్ ఉక్కుపాదం మోపుతుంటుంది. జిన్‌పింగ్ అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పారిశ్రామిక వేత్తల నుంచి మంత్రుల వరకు చాలా మంది అకస్మాత్తుగా అదృశ్యమవుతున్నారు. కొన్ని నెలలు, ఏళ్ల పాటు వారి జాడ ఉండదు. చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ కూడా అలాగే అదృశ్యమయ్యారు. అలీబాబా గ్రూప్‌ను స్థాపించి అపర కుబేరుడిగా ఎదిగిన జాక్‌మా.. 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లో పడ్డారు. తర్వాత ఆయన గ్రూప్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అనంతరం ఏడాదిన్నర పాటు కనిపించకుండా పోయారు.

## దిల్లీలో 'మహా' రాజకీయం.. అమిత్ షా ఇంట కీలక భేటీ



శాసనసభ / హైదరాబాద్ : మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పరిణామాల నడుమే రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిందే గురువారం రాత్రి కేంద్ర మంత్రి అమిత్ షా తో సమావేశమయ్యారు.సాయంత్రం దిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా షా నివాసానికి చేరుకున్నారు. మరోవైపు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, దేవేంద్ర ఫడణవీస్, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌లు కూడా రాత్రి పది గంటల సమయంలో హోంమంత్రి ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఏర్పాటు విషయంలో మహాయుతి పక్షాల మధ్య భేటీ జరగనుంది. భేటీ అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ఏర్పాటుపై ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉంది.రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తాను అడ్డు కాబోనని.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో మహారాష్ట్ర సీఎం పగ్గాలు భాజపాకే దక్కుతాయని, దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు డిప్యూటీ సీఎంలు, కేబినెట్ బెర్తులపై స్పష్టత రానుంది.

## ఎవరి మ్యూజిక్‌కు.. ఎవరు డాన్స్ చేస్తున్నారో ప్రజలకు అర్థమైంది: కిషన్‌రెడ్డి



శాసనసభ / హైదరాబాద్ : గురివింద గింజ తరహాలో భారాస వ్యవహరిస్తోన్న తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారాస నుంచి గెలిచిన వారిని కాంగ్రెస్‌లోకి..చేతి గుర్తుపై గెలిచిన వారిని గులాబీ పార్టీలోకి పంపించుకుని.. మంత్రి పదవులు తీసుకున్నప్పుడు.. ఎవరు? ఎవరితో కలిసినట్లో కేటీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఈ మేరకు కిషన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్, భారాసపై విమర్శలు గుప్పించారు.మేం గిల్లినట్లు చేస్తాం.. మీరు ఏడ్చినట్లు చేయండని తెరచాటు ఒప్పందంతో భారాస, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. పదేళ్ల పాటు భారాస అనుసరించిన మోసపూరిత విధానాలనే.. కాంగ్రెస్ పార్టీ ఏడాదిగా అనుసరిస్తోందన్నారు. భారాస హయాంలో జరిగిన కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం చూస్తే ఎవరితో ఎవరు కలిసున్నారనే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ఎవరు సంగీతం వాయిస్తే..ఎవరు డాన్స్ చేస్తున్నారో ప్రజలకు ఇప్పటికే అర్థమైపోయిందని ఎద్దేవా చేశారు.

## ములుగు నియోజకవర్గంలో కొత్తగా మరో మండలం.. మాట నిలబెట్టుకున్న మంత్రి




శాసనసభ / హైదరాబాద్: ములుగు నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలం ఏర్పాటు కానుంది. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. ఎన్నికల్లో ఇచ్చిన మాటను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నిలబెట్టుకున్నారు.మంత్రిగా ఏడాదిలోపే మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటుకు కృషి చేశారు. మల్లంపల్లి ప్రాంత ప్రజల పదేళ్ల ఆకాంక్షను మంత్రి సీతక్క నెరవేర్చారు. కాగా.. కొత్తగా మల్లంపల్లి మండల ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు సీతక్క ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మల్లంపల్లి ప్రత్యేక మండలం కోసం ప్రజల 10 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసి మల్లంపల్లి మండల ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలం కోసం అలుపెరగని పోరాటం చేసి మండలాన్ని సాధించుకున్న మల్లంపల్లి ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి మండలం ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మల్లంపల్లి ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అలాగే.. త్వరగా జీవో రావడానికి కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీతక్క కృతజ్ఞతలు చెప్పారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
శుక్రవారం 29 నవంబర్ - 2024

## ములుగు నియోజకవర్గంలో కొత్తగా మరో మండలం.. మాట నిలబెట్టుకున్న మంత్రి




శాసనసభ / హైదరాబాద్ : ములుగు నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలం ఏర్పాటు కానుంది. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. ఎన్నికల్లో ఇచ్చిన మాటను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నిలబెట్టుకున్నారు.మంత్రిగా ఏడాదిలోపే మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటుకు కృషి చేశారు. మల్లంపల్లి ప్రాంత ప్రజల పదేళ్ల ఆకాంక్షను మంత్రి సీతక్క నెరవేర్చారు. కాగా.. కొత్తగా మల్లంపల్లి మండల ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు సీతక్క ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మల్లంపల్లి ప్రత్యేక మండలం కోసం ప్రజల 10 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసి మల్లంపల్లి మండల ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలం కోసం అలుపెరగని పోరాటం చేసి మండలాన్ని సాధించుకున్న మల్లంపల్లి ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి మండలం ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మల్లంపల్లి ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అలాగే.. త్వరగా జీవో రావడానికి కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీతక్క కృతజ్ఞతలు చెప్పారు.

## అన్నదాతలకు ఈ నెల 30న ఖాతాల్లోకి డబ్బులు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో రుణమాఫీ జరగని సుమారు 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో జరగనున్న 'రైతు పండుగ' సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జరగగా, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుమ్మల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ సులోచనతో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ అప్పుల పాలు చేసిందని విమర్శించారు. ఇంత అప్పుల్లో ఉన్నా, రూ.47 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఇప్పటికే 22 లక్షల మందికి రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, తెల్లరేషన్ కార్డు లేకపోవడం, వివిధ టెక్నికల్ సమస్యలతో ఆగిపోయిన సుమారు 3 లక్షల మంది రైతులకు మహబూబ్‌నగర్ లో ఈ నెల 30న జరగబోయే రైతు పండగ రోజు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.47 వేల కోట్లు కేటాయించాం. అందులో నుంచి రూ.18 వేల కోట్లు వెచ్చించి ఇప్పటికే పలువురికి రుణమాఫీ చేశాం. రేషన్ కార్డు లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో సుమారు 3 లక్షల మందికి రుణమాఫీ జరగలేదని మా దృష్టికి వచ్చింది. వారందరికీ ఈ నెల 30న రుణమాఫీ డబ్బులు జమ చేస్తాం. – మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రంగారెడ్డి జిల్లాకు ఇరిగేషన్ కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఎలాంటి ప్రాజెక్ట్ అయినా ఎక్కువే కేటాయిస్తామన్నారు. రైతును రాజును చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో ఒక అతి పెద్ద మార్కెట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే నూతనంగా కొందుర్గు మండలానికి మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తామని, ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) వస్తే షాద్‌నగర్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

## కేటీఆర్ దిలావర్‌పూర్‌కు రండి అక్కడే తేలుద్దాం

చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ దిలావర్‌పూర్ రావాలన్న సీతక్క కంపెనీకి అనుమతులు ఎవరిచ్చారనేది అక్కడే తేలుస్తామన్నారు."ఇథనాల్ కంపెనీకి 2022 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇచ్చింది. ఆనాటి బీఆర్ఎస్ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ధర్నాలు చేస్తుంటే దాన్ని నిస్సిగ్గుగా ఎక్స్‌లో పోస్టులు పెట్టి మమ్మల్ని(కాంగ్రెస్ ప్రభుత్వాన్ని) బద్నాం చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని, అప్పటి సీఎం కేసీఆర్ సంతకాలను అన్నింటిని సమన్వయం చేసి పరిశ్రమకు సంపూర్ణమైన అనుమతులు ఇప్పించింది కేటీఆర్. ఈ పర్మిషన్లు వచ్చే నాటికి ఆ కంపెనీ డైరెక్టర్‌గా తలసాని సాయికిరణ్ ఉన్నారు. దాదాపు 10 మంది డైరెక్టర్‌లతో ఆ సంస్థ ఉంది. కడప జిల్లాకు చెందిన పుట్టా సుధాకర్ కుమారుడు ఇందులో డైరెక్టర్. పుట్టా సుధాకర్, తలసాని వియ్యంకులు." – సీతక్క, మంత్రి దిలావర్‌పూర్‌లో రైతులతో చర్చకు రండి : దిలావర్ పూర్‌లో రైతులతో చర్చకు వస్తారా? అని కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. ఆసెంబ్లీలో కూడా దీనిపై చర్చపెట్టి స్పీకర్ ముందు అన్ని అధారాలు ఉంచి చర్చ ఏర్పాటు చేస్తామని అన్నారు. దిలావర్‌పూర్‌లో ఇథనాల్ కంపెనీకి అనుమతులు గత ప్రభుత్వంలో ఇచ్చి తమను(కాంగ్రెస్ ప్రభుత్వాన్ని) బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే చిల్లర, కుళ్లు రాజకీయాలు బీఆర్ఎస్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పులు చేసిందీ మీరే(బీఆర్ఎస్), విధ్వంసం చేసింది మీరే, ప్రజలకు రెచ్చగొట్టేది మీరేనంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.

## ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ మన్మోహన్.. సుప్రీం జడ్జిగా సిఫార్సు!

సమావేశమై జస్టిస్ మన్మోహన్ పేరును సర్వోన్నత న్యాయస్థానానికి న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేయాలని నిర్ణయించింది. కొలీజియంలోని ఇతర సభ్యులు జస్టిస్‌లు బీఆర్ గవాయ్, సూర్యకాంత్, హృషికేష్ రాయ్, ఏఎస్ ఓకా సిఫార్సు చేశారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 32 మంది న్యాయమూర్తులు ఉన్నారు. జస్టిస్ హిమా కోహ్లీ, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌లు పదవీ విరమణ చేసిన తర్వాత సుప్రీంకోర్టులో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి.మన్మోహన్ బ్యాగ్రౌండ్ ఇదే..జస్టిస్ మన్మోహన్.. జమ్మూ మరియు కాశ్మీర్ గవర్నర్‌గా మరియు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా పనిచేసిన ప్రముఖ బ్యూరోక్రాట్ నుంచి రాజకీయవేత్తగా మారిన దివంగత జగ్మోహన్ కుమారుడు. సీనియర్ న్యాయవాదిగా ఉన్న జస్టిస్ మన్మోహన్ మార్చి 13, 2008న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. డిసెంబర్ 17, 2009న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఢిల్లీ యూనివర్సిటీలోని క్యాంపస్ లా సెంటర్ నుంచి న్యాయ పట్టా పొందారు. తర్వాత 1987లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.

## మహారాష్ట్ర సీఎం దేవేంద్రుడేనా..? డిప్యూటీలుగా షిండే, పవార్..



శాసనసభ / హైదరాబాద్ : మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ కాబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ నిర్ణయానికి మహాయుతిలోని శివసేన, ఎన్సీపీలు అంగీకరించినట్లు సమాచారం. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే,అజిత్ పవార్ ఉండబోతున్నారు. తాజాగా అమిత్ షాతో సమావేశమై న ముగ్గురుఈ ప్రతిపాదనకు అంగీకరించారని తెలుస్తోంది.మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి మహాయుతి ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 288 సీట్లలో 233 స్థానాలను బీజేపీ కూటమి గెలుచుకుంది. ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్సీపీ శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే శివసేన కేవలం 50 లోపు స్థానాలకే పరిమితమైంది. ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ కొన్ని రోజులుగా సీఎం ఎవరనేదానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ రోజు అమిత్ షాతో ఇరువురు ముగ్గురు నేతలు భేటీ అయ్యారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. దేవేంద్ర ఫడ్నవీస్‌కి సీఎం పదవి దక్కినట్లుగా తెలుస్తోంది.వద్దే హెూం మంత్రిత్వ శాఖ ఉంటుందని సోర్సెస్ చెబుతున్నాయి.ఇక డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే,అజిత్ పవార్ ఉండబోతున్నారు. ఏక్‌నాథ్ షిండేకి అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ,అజిత్ పవార్‌కి ఆర్థిక శాఖ దక్కుతుందని సమాచారం..

## 13 ఏళ్ల తర్వాత ఢిల్లీలో నమోదైన ప్రాణాంతక వ్యాధి..



శాసనసభ / న్యూఢిల్లీ : అత్యంత ప్రమాదకరమైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్లలో "జపనీస్ ఎన్సెఫాలిటిస్)" ఒకటి. సాధారణంగా "మెదడు వాపు" వ్యాధిగా పిలిచే ఈ ప్రాణాంతకమైన వ్యాధి 13ఏళ్ల తర్వాత ఢిల్లీలో కనిపించింది. దశాబ్దం తర్వాత మొదటి కేసు నమోదైనట్లు మున్సిపల్ ఆరోగ్య విభాగం గురువారం వెల్లడించింది.పశ్చిమ ఢిల్లీలోని బిందాపూర్‌కు చెందిన 72 ఏళ్ల వ్యక్తికి ఈ వ్యాధి సోకినట్లు సమాచారం. నవంబర్ 3న ఛాతీ నొప్పి రావడంతో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో చేరారు.జపనీస్ ఎన్సాఫాలిటిస్ అనేది జూనోటిక్ వైరల్ వ్యాధి. ఇది జేఈ వైరస్ వల్ల వస్తుంది. ఈ వ్యాధిలో మరణాల రేటు ఎక్కువగా ఉంటుంది. ఒక వేళ రోగి జీవించి ఉన్నప్పటికీ వివిధ స్థాయిల్లో నరాల సంబంధి త అనారోగ్యంతో బాధపడొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ చివరిసారిగా 2011లో ఢిల్లీలో 14 మందికి సోకింది.ఎయిమ్స్, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కమ్యూనిటీ మెడిసిన్ అడిషనల్ ప్రొఫెసర్ హర్షల్ ఆర్ సాల్వే మాట్లాడుతూ..జపనీస్ ఎన్సెఫాలిటి స్ క్యూలెక్స్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుందని, ఈ దోమలు మురికినీరు, అపరిశుభ్ర పరిసరాల్లో సంతానోత్పత్తి చేస్తుంది. జ్వరం, మైయాల్జియా, శరీర నొప్పులు, తలనొప్పి, తీవ్రమైన సందర్భాల్లో గందరగోళం, స్పృహ కోల్పోవడం, మూర్ఛ వంటి లక్షణాలు ఉంటాయి. పిల్లలు ఈ వ్యాధికి ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. రోగనిరోధక శక్తి పిల్లల్లో తక్కువగా ఉండటం వల్ల ఈ వ్యాధి వారిలో ప్రమాదకరంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ డేటా ప్రకారం, 2024లో 24 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 1,548 JE కేసులు నమోదయ్యాయి. ఒక్క అస్సాంలోనే 925 కేసులు నమోదయ్యాయి. పిల్లలకు రెండు డోసుల్లో జేఈ టీకాలు వేయాలని, బెడ్ నెట్స్, దోమల నివారణ తదితరాలను ఉపయోగించి దోమల బెడదను అరికట్టాలని నిపుణులు పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే, నియంత్రణ చర్యలు ప్రారంభించినట్లు ఢిల్లీ మున్సిపాలిటీ చెప్పింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, 2013 నుండి యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌లో రెండు డోసుల వ్యాక్సిన్‌లు భాగంగా ఉన్నాయి.

## గాంధీ కుటుంబం కొత్త శకం-ఒకేసారి ఎంపీలుగా ముగ్గురు..! లోక్ సభలో రచ్చే..

గాంధీ కుటుంబంలో అరుదుగా కనిపించే దృశ్యం. అదీ దేశ అత్యున్నత సభ పార్లమెంట్ లో. ఒకే సారి గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు ఎంపీలుగా ఉన్నారు.గతంలో అత్యధికంగా గాంధీ కుటుంబం నుంచి ఇద్దరు మాత్రమే ఎంపీలుగా పనిచేసిన చరిత్ర ఉంది. కానీ ఇప్పుడు సోనియాగాంధీ, ఆమె పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా రూపంలో ముగ్గురు ఎంపీలుగా ఉన్నార. సోనియా రాజ్యసభ ఎంపీగా, రాహుల్, ప్రియాంక లోక్ సభ ఎంపీలుగా ఉన్నారు.తాజాగా అన్న రాహుల్ గాంధీ వదులుకున్న వాయనాడ్ లోక్ సభ సీటులో జరిగిన ఉపఎన్నికలో పోటీ చేసిన ప్రియాంక గాంధీ అన్నను మించి నాలుగు లక్షలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. తద్వారా ఎన్నికల్లో ఘనంగా ఎంట్రీ ఇచ్చారు. ఇన్నాళ్లు వారసత్వ రాజకీయాల పేరుతో ప్రత్యర్థులు విమర్శలు చేస్తారనే భయంతో ఎన్నికలకు దూరంగా ఉండిపోయిన ప్రియాంక గాంధీకి ఎంట్రీలో ఓటర్లు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. దీంతో ఇవాళ ప్రియాంక పార్లమెంట్ లో ఘనంగా ఎంట్రీ ఇచ్చారు.తల్లి సోనియాగాంధీ, అన్న రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్ కు వచ్చిన ప్రియాంక గాంధీ వాద్రా.. అన్న తరహాలోనే రాజ్యాంగ ప్రతిని చేత్తో పట్టుకుని ఎంపీగా ప్రమాణం చేశారు. ఆ తర్వాత స్పీకర్ తో పాటు అన్నకూ నమస్కరించి ఎంపీగా సంతకం చేశారు.అనంతరం తల్లి, అన్నతో కలిసి ఫొటోలు తీసుకున్నారు. ఇంతటితో ఆయిపోలేదు. ఇప్పటికే పార్లమెంట్ ప్రతీ సమావేశంలోనూ రాహుల్ గాంధీ లోక్ సభలో విపక్ష నేత హెూదాలో దుమ్మురేపుతున్నారు. అగ్నికి వాయువు తోడైనట్లు ఇప్పుడు ప్రసంగాల్లో దిట్ట అయిన ప్రియాంక కూడా ఆయనకు తోడైతే లోక్ సభలో కాంగ్రెస్ వాణి మరింత బలంగా వినిపించబోతోంది.

## మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు.. మూసీ పేరుతో చేసిన రియల్ ఎస్టేట్‌కు వ్యతిరేకం

చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు.280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు.బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు.బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

( మొదటి పేజీ తరువాయి )

## ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులా ?.. బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా

విద్యార్థి నాయకులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బుధవారం అరెస్టు చేసి ఇప్పటికీ తమ విద్యార్థి నాయకుల జాడ చెప్పకుండా రాత్రంతా తిప్పుతారా అని ప్రశ్నించారు. ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని మండి పడ్డారు. సమస్యలపై నిలదీస్తే నిర్బంధాలా, బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుల అన్నం పెడుతున్నారని ప్రశ్నిస్తే కేసులు పెడ్తారా అని విమర్శించారు. గురుకుల సమస్యలపై, విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. మా బీఆర్ఎస్వీ నాయకులు గురుకుల బాట పాడుతాం అంటే అడ్డుకుంటారా అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అరెస్టు చేసిన వానికి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గురుకులాలు,జడ్పీ స్కూళ్లల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా మాసబ్ ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ వద్ద బీఆర్ఎస్వీ నేతలు బుధవారం మెరుపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సహా విద్యార్థి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల మరణాలు, ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లపై నమ్మకం పోతున్నదని తెలిపారు. సర్కార్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ పర్యటిస్తుందని తెలిపారు.

## ఇథనాల్ కంపెనీలో మాకు వాటాలు లేవు..

దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు.శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

## నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో కొండా సురేఖకు కోర్టు సమన్లు

ప్రముఖ నటుడు నాగార్జున పరువు నష్టం కేసులో తెలంగాణ మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. కొండా సురేఖపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేసింది. తనపై కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున కోర్టులో పరువు నష్టం కేసు వేశారు.దీనిని విచారించిన న్యాయస్థానం పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంది. మంత్రికి సమన్లు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఆరోజు జరిగే విచారణకు మంత్రి హాజరు కావాలని ఆదేశించింది.నాగచైతన్య, సమంత విడాకులపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. ఆమె వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరువు నష్టం దావా వేశారు. ఈ రెండు కేసుల్లోనూ పిటిషనర్ల వాదనలను కోర్టు రికార్డ్ చేసింది.

## ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం–కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

## గురుకులాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు టాస్క్‌ఫోర్స్

గురుకులాలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు తెలంగాణ ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవల గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూశాయి. ఈ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను టాస్క్‌ఫోర్స్ తేల్చనుంది.ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను తేల్చి, బాధ్యులను గుర్తించనుంది.పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీలో సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని తెలంగాణ సీఎస్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది.ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు ఆహారం వడ్డించాలి.ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

శాసనసభ తెలుగు దినపత్రిక

శుక్రవారం 29 నవంబర్ - 2024

# సెన్సెక్స్ 1200 పాయింట్లు డౌన్.. మళ్లీ 24 వేల దిగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు రేపుతుండగా.. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ పతనానికి కారణమైంది. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 24 వేల పాయింట్ల దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ₹2 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.443 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 80,281.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,234.08) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో స్వల్ప శ్రేణిలో కదలాడిన సూచీల.. 10.30 గంటల తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 78,918.92 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1190.34 పాయింట్ల నష్టంతో 79,043.74 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 360.75 పాయింట్లు నష్టంతో 23,914.15 పాయింట్ల వద్ద స్థిరపడింది.



డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 84.49గా ఉంది.

ఒకే ఒక్కటి: సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క ఎస్‌బీఐ మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్ల స్థాయి వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔనసు 2645 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### కారణాలు ఇవే..

అమెరికాలో అక్టోబర్ నెల వినియోగదారుల ఖర్చుకు సంబంధించి వెలువడిన గణాంకాలు ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై ఆందోళన నెలకొంది. మార్కెట్ అంచనాలు 0.3 శాతంగా ఉండగా.. 0.4 శాతంగా నమోదు కావడంతో వడ్డీ రేట్ల కోత నెమ్మదించొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి.
మరోవైపు ఫెడ్ వడ్డీ రేట్ల కోత నెమ్మదించొచ్చన్న అంచనాల నేపథ్యంలో దేశీయ ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కూడా సూచీల పతనానికి మరో కారణం. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఇవాళ 2.39 శాతం నష్టపోగా.. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 1.63 శాతం మేర పతనమైంది. ఐటీ స్టాక్స్ ఇన్ఫోసిస్ (3.46%), హెచ్‌సీఎల్ (2.45%), టెక్ మహీంద్రా (2.28%), టీసీఎస్ (1.94%) నష్టాలు చవిచూశాయి.
మన మార్కెట్లలో చాలా రోజుల తర్వాత విదేశీ మదుపర్లు నెట్ బయ్యర్లుగా నిలిచినప్పటికీ.. బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఎఫ్ఐఐల నికర కొనుగోళ్లు రూ.7.78 కోట్లుగా నమోదైంది. ముఖ్యంగా డాలర్ ఇండెక్స్ బలపడుతుండటం ఎఫ్ఐఐలు మునుపటి దూకుడు ప్రదర్శించకపోవచ్చన్న అంచనాలు మన మార్కెట్‌లో వీక్ సెంటిమెంట్‌కు కారణమైంది.

# డిసెంబర్ వచ్చేస్తోంది.. ఈ డెడ్‌లైన్స్ గుర్తున్నాయా?



డిసెంబర్ నెల వచ్చేస్తోంది. క్యాలెండర్ సంవత్సరానికి మాత్రమే చివరి నెల కాదు.. కొన్ని ఆర్థిక సంబంధిత వ్యవహారాలకూ ఈ నెలే డెడ్‌లైన్.ఆధార్ ఉచిత అప్‌డేట్, స్పెషల్ ఎఫ్‌డీల గడువులు ఈ నెలే ముగియనున్నాయి. క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొన్ని మార్పులు రానున్నాయి.

**14తో ముగియనున్న ఆధార్ గడువు**

ఆధార్ వివరాలను
ఉచితంగా అప్‌డేట్
చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు డిసెంబర్ 14తో ముగియనుంది. ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసుకోవాలనుకొనేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోండి. లేదంటే గడువు తర్వాత ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది.

**స్పెషల్ ఎఫ్‌డీ గడువులు**

ఐడీబీఐ బ్యాంక్ తీసుకొచ్చిన ఉత్సవ్ స్పెషల్ డిపాజిట్ గడువు డిసెంబర్ 31తో ముగియనుంది. 300 రోజులు, 375 రోజులు, 444 రోజులు, 700 రోజుల గడువు ఈ ఎఫ్‌డీలను బ్యాంక్ అందిస్తోంది. ఆయా ఎఫ్‌డీలపై సాధారణ పౌరులకు వరుసగా 7.05%, 7.25%, 7.35%, 7.20% శాతం వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్ల అదనం.
పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ స్కీములూ డిసెంబర్ 31తో ముగియనున్నాయి. సాధారణ పౌరులకు 222 రోజులకు 6.30%, 333 రోజులకు 7.20%, 444 రోజులకు 7.30%, 555 రోజులకు 7.45%, 777 రోజులకు 7.25%, 999 రోజులకు 6.65% చొప్పున వడ్డీని బ్యాంక్ ఆఫర్ చేస్తోంది.

**క్రెడిట్ కార్డు మార్పులు**

యాక్సిస్ బ్యాంక్.. కొన్ని క్రెడిట్ కార్డులపై ఫైనాన్స్ ఛార్జీలను 3.6 శాతం నుంచి 3.75 శాతానికి పెంచింది. రెంటల్ పేమెంట్‌పై 1 శాతం ఫీజు వసూలు చేయనుంది. రూ.10వేల పైన చేసే వాలెట్ లోడింగ్‌లపైనా 1 శాతం ఫీజు వసూలు చేయనుంది. ఈ మార్పులు డిసెంబర్ 20 నుంచి అమల్లోకి రానున్నాయి.
ఇక్సిగో ఏయూ క్రెడిట్ కార్డుకు సంబంధించి ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ చేపట్టిన మార్పులు డిసెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎడ్యుకేషనల్, ప్రభుత్వ చెల్లింపులపై ఇకపై రివార్డు పాయింట్లు లభించవు.
బిలేటెడ్ రిటర్నుల గడువు ఏదైనా కారణం చేత గత ఆర్థిక సంవత్సరానికి (2023-24) సంబంధించి రిటర్నులు దాఖలు చేయకపోయి ఉంటే.. డిసెంబర్ 31లోపు బిలేటెడ్ రిటర్నులు చెల్లించొచ్చు. పెనాల్టీ చెల్లించి ఈ రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.

# ఒక జంట నెలలో ఎన్ని సార్లు సెక్స్ చేయాలి అని మీకు తెలుసా?



భార్యాభర్తల మధ్య కోరికలు, ఆనందం ఉంటేనే భార్యాభర్తల మధ్య ప్రేమను పెంపొందించడానికి సెక్స్ ఒక వారధిలా పనిచేస్తుంది.ఒత్తిడి, నిస్పృహ, పని భారం, ఆరోగ్య సమస్యలు, సోమరితనం తదితర కారణాల వల్ల భార్యాభర్తల మధ్య ప్రేమ తగ్గి, శృంగార కోరిక నశిస్తుంది.వివాహిత జంటలు తమ వైవాహిక సంబంధాన్ని బలపరచుకోవడానికి మరియు ప్రేమను పెంచుకోవడానికి సెక్స్ అనేది శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఔషధం.శృంగారం పట్ల కోరిక ఉంటేనే బిడ్డ పుట్టడం సాధ్యమవుతుంది కానీ నేటి యువ జంటల్లో ఆ ఆసక్తి తగ్గుతోంది ఆహారపు అలవాట్లు, అనుసరించే జీవనశైలి.ఈ రోజుల్లో లైంగిక సంపర్కం వల్ల గర్భం దాల్చడమే కాకుండా జంటల ప్రేమను పెంపొందించడంతోపాటు శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.సరే అసలు విషయానికి వద్దాం.ఒక జంట నెలలో ఎన్ని సార్లు సెక్స్ చేయాలి అని మీకు తెలుసా? **భార్యాభర్తల మధ్య గొడవలు తగ్గితే నెలలో 16 సార్లు సెక్స్‌లో పాల్గొనాలి.**

# రోజూ ఒక్క గ్లాసు ఈ జ్యూస్ తాగితే చాలు.. పాత రోగాలు ఖతం..!



నేటి జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్ల వల్ల గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు సర్వసాధారణమైపోయాయి. వాటి వల్ల గుండెలో మంట, నెర్వస్ నెస్, రెస్ట్ లెస్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి.దీనిని నివారించ డానికి మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవ డం చాలా ముఖ్యం. రోజూ రాత్రిపూట ఒక గ్లాసు సెలరీ జ్యూస్‌ను తాగితే.. అనేక సమస్యల నుంచి బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ సెలరీ జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం.సెలెరీ రసం ప్రయోజనాలు : ఆకుకూరల వాడకం రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. సెలరీ అనేది అపియాసి కుటుంబానికి చెందిన కూర. ఇది కాస్త కొత్తిమీరలా కనిపిస్తుంది. సెలెరీలో పోషకాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. సెలెరీలో విటమిన్ కె, సి, పొటాషియం, ఫోలేట్ వంటి మంచి పోషకాలు ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం..ఈ ఆకు రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు, శరీరా నికి కావాల్సిన పోషకాలు అందిస్తుంది.కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం : సెలెరీ రసాన్ని తగినంత మొత్తంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. దీనిలో థైమోల్ అనే మూలకం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. సెలెరీ రసం కడుపు ఆమ్లాన్ని తటస్థం చేయడానికి సహాయపడు తుంది. ఇది హార్ట్ బర్న్, ఎసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.ఆందోళన, విశ్రాంతి లేకపోవడం నుండి ఉపశమనం : సెలెరీ రసాన్ని తాగితే ఆందోళన, విశ్రాంతి లేకపోవడం నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది.ఊబకాయంతో బాధపడేవా రికి కూడా సెలెరీ చాలా ఉపయోగకరంగా పరిగణించ బడుతుంది. అంతే కాకుండా.. ఆకుకూరలు ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో కూడా సహాయపడ తాయి. ఇది..మహిళలకు చాలా ఉపయోగపడుతుంది. పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.వ్యాధుల నివారణ : సెలెరీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ శరీరంలో మంటను నివారిస్తుంది.. వ్యాధులను నివారిస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ నష్టాన్ని నివారిస్తాయి మరియు జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. ఇందులో అపియం అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అల్సర్, జీర్ణక్రియ వంటి కడుపు సమస్యలను నివారిస్తుంది. అధ్యయనాల ప్రకారం, సెలెరీ రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ నియంత్రణలో ఉంటాయి:సెలెరీ గుండె జబ్బులకు కారణమయ్యే కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది తక్కువ కేలరీల ఆకు. ఇది బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. ఆకలిని తగ్గిస్తుంది. సెలెరీలో అపిజెనిన్, లుటియోలిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. క్యాన్సర్ కణాలతో పోరాడే గుణాలు దీనిలో ఉన్నాయి. ఈ జ్యూస్ ను తరచుగా తాగితే క్యాన్సర్ ముప్పు దూరం అవుతుంది.

# వాయు కాలుష్యంతో పోరాడే 4 రకాల టీలు.. వీటితో శ్వాసకోశ సమస్యలకు చెక్



వాయు కాలుష్యం.. సహజ వాయువులతో నిండిన వాతావరణాన్ని కలుషితం చేసి, మనుషుల ఆరోగ్యంతో పాటు జీవావరణ సమతౌల్యతను, జీవరాశుల ఉనికిని నాశనం చేస్తుంది. శ్వాసక్రియ నుంచి స్ట్రాటో ఆవరణలోని ఓజోన్ పొర వరకు అన్నింటినీ దెబ్బతీస్తుంది.చెట్లను నరికివేయడం, జనాభా పెరగడం వంటి అనేక కారణాల వల్ల వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి మానవ ఆరోగ్యం దెబ్బతింటోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాబోయే తరాలు స్వచ్ఛమైన గాలి పీల్చేలా పర్యావరణాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అయితే %ా% ప్రస్తుతం చలికాలంలో వాయు కాలుష్యం ప్రభావం అధికంగా ఉంటుంది. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు పెరగడం, కళ్ళు దెబ్బతినడం, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. కొన్ని ఆరోగ్యకరమైన హెర్బల్ టీలని తీసుకుంటే.. ఈ కాలుష్యం నుంచి వచ్చే ప్రభావాలను నివారించవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం..**అల్లం టీ..** చలికాలంలో చాలా ఇళ్లలోని వంటగదిలో అల్లం సులభంగా దొరుకుతుంది. ఇది చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా కలిగి ఉంటుంది. అల్లంలో ఉండే జింజెరాల్ శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అల్లం టీ కూడా ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది. శ్వాసకోశ వాపు నుంచి ఉపశమనం అందిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. **లైకోరైస్ టీ తాగండి..**ఆయుర్వేదంలో దగ్గు, గొంతు నొప్పి, శ్వాసనాళ ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి లైకోరైస్ ని ఉపయోగిస్తారు. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, దగ్గు నుంచి ఉపశమనం కలిగించే లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి లైకోరైస్ టీ తాగడం వల్ల చలికాలంలో ఉండే చల్లని ఉష్ణోగ్రతలను నివారించడానికి, ఆరోగ్యంపై గాలిలో కాలుష్యం వల్ల కలిగే దుష్ప్రభావాల నుంచి రక్షించడానికి ఉపయోగకరంగా ఉంటుంది.**యూకలిప్టస్ టీ..** యూకలిప్టస్ టీ వాయు కాలుష్యం యొక్క ఆరోగ్య ప్రభావాలతో పోరాడడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ హెర్బల్ టీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. యూకలిప్టస్ ఆయిల్ శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది.**పిప్పరమెంటు టీ..**పిప్పరమింట్ టీ శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడమే కాకుండా.. మీ మానసిక స్థితిని మెరుగు పర్చడంలో కూడా సహాయపడుతుంది. పుదీనా టీ తాగడం వల్ల తాజాదనం వస్తుంది. ఈ టీ శ్వాసనాళాల కండరాలను సడలిస్తుంది. దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు.

# నేటి రాశి ఫలాలు..

**12 రాశుల ఫలితాలు ఇలా...**

**(29/11/2024)**



మేషం : అనుకూల ఫలాలు ఉంటాయి. స్థిర నిర్ణయాలతో మంచిని సాధిస్తారు. బంధువులతో ఆనందంగా గడుపుతారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రయాణసౌఖ్యం ఉంది.
పంచముఖ ఆంజనేయ స్తోత్రం పారాయణ శుభకరం.

వృషభం : విందు,వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో అనుకూల ఫలితాలు ఉన్నాయి. ఒక వ్యవహారంలో డబ్బు మీ చేతికి అందుతుంది. విష్ణు సహస్రనామం చదివితే ఇంకా బాగుంటుంది.

మిథునం : బంధు,మిత్రులతో సంతోషంగా గడుపుతారు. కుటుంబ సభ్యుల సలహాలు అనుకూలిస్తాయి. స్థిరమైన ఆలోచనలు మేలు చేస్తాయి. గణపతి అష్టోత్తరం చదివితే బాగుంటుంది.

కర్కాటకం : కీలకమైన పనులను ప్రారంభిస్తారు. మీ ధర్మం మిమ్మల్ని ఉన్నతుల్ని చేస్తుంది. బంధువుల వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్థిరమైన ఆలోచనావిధానంతో ముందుకు సాగి సత్ఫలితాలను పొందుతారు. శ్రీవేంకటేశ్వరస్వామి సందర్శనం శుభకరం.

సింహం : ఒక ముఖ్యమైన పనిని విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు. కొన్ని సంఘటనలు ఉత్సాహాన్ని ఇస్తాయి. ఒక వార్త మీ ఇంట ఆనందాన్ని నింపుతుంది. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని పూజిస్తే శుభ ఫలితాలు కలుగుతాయి.

కన్య : మిశ్రమ వాతావరణం ఉంటుంది. మీ మీ రంగాల్లో జాగ్రత్తగా మెలగాలి. అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. శాంతంగా వ్యవహరిస్తే మేలు జరుగుతుంది. విరోధులను తక్కువగా అంచనా వేయవద్దు. సూర్య ఆరాధన శుభప్రదం.

తుల : వృత్తి, ఉద్యోగ, వ్యాపారాది రంగాలలో అనుకూల ఫలితాలు ఉన్నాయి. తెలివితేటలతో ఆలోచించి కొన్ని కీలకమైన పనులను పూర్తిచేయగలుగుతారు. చిత్తసౌఖ్యం ఉంది. మనోధైర్యం సదా మిమ్మల్ని కాపాడుతుంది. శ్రీప్రసన్నాంజనేయ స్తోత్రం పారాయణ చేయాలి.

వృశ్చికం : మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. అధికారుల సహకారం ఉంటుంది. ఆర్థిక సంబంధ విషయాల్లో తగు జాగ్రత్తలు అవసరం. శ్రీగణపతి అష్టోత్తరం చదివితే శు భఫలితాలు కలుగుతాయి.

ధనుస్సు : ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువుల సహకారం అందుతుంది. ఒక శుభవార్త మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. సమాజంలో మీ పేరుప్రతిష్టలు పెరుగుతాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ దైవారాధన మానవద్దు.

మకరం : ఒక ముఖ్యమైన సమస్య పరిష్కారం అవుతుంది. ఇష్టమైన వారితో కాలాన్ని గడుపుతారు. వ్యాపారంలో అనుకూల ఫలితాలు ఉన్నాయి. చిత్తసౌఖ్యం ఉంది. ఇష్టదైవ స్తుతి శు భప్రదం.

కుంభం : ప్రారంభించిన పనులలో ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలి. చంచలబుద్ధి ఇబ్బంది కలిగిస్తుంది. దుర్జన సాంగత్యం వల్ల సమస్యలు పెరుగుతాయి. నవగ్రహ ధ్యానం శు భప్రదం.

మీనం : మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. ప్రారంభించబోయే పనుల్లో అనుకున్నదాని కన్నా ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. మనోబలం తగ్గకుండా చూసుకోవాలి. అవసరానికి డబ్బు మీ చేతికి అందుతుంది. శ్రీహరి ఆరాధన శుభప్రదం.

తెలంగాణ

# శాసనసభ

తెలుగు దినపత్రిక









# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి...

- పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి.
- విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి.
- జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం.
- వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం.
- బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు.



**శాసనసభ / హైదరాబాద్ స్టేట్ నెట్వర్క్ ఇంచార్జ్ పి వెంకటేష్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు,సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో కావలి బుగ్గ రాములు ముదిరాజ్‌కు చోటు కల్పించాలి

### - ఆరుట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం

**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** మంచాల మండలం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ కుచోటు కల్పించాలని కోరుతూ గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాష,కార్యదర్శి దాసరమోనిరమేష్ఆధ్వర్యంలోఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతమంది నాయకులు గ్రామ కమిటీకి సమాచారం ఇవ్వ కుండా వాళ్లకు ఇష్టం వచ్చినట్టు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలోచోటు కల్పించాలని ఇతరుల పేర్లు ఇవ్వడం సరైన పద్ధతికాదు గ్రామంలో కార్యకర్తలకు,నాయకులకు సమాచారం లేకుండా కొంతమంది నాయకులు తన ఇష్ట రాజ్యంగా వ్యవహరించడం సరైనది కాదని, ఇప్పటికైనా ఆ నాయకులు తీరు మార్చుకోవాలని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న సీనియర్ నాయకులను గ్రామకమిటీ సభ్యులను పక్కనపెట్టి ఇష్టరాజ్యంగా కమిటీలో పేర్లు తానే ఫైనల్ చేయడం సరైన పద్ధతి కాదు రాబోయే రోజుల్లో ఇలానే ఇష్ట రాజ్యంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తున్న సీనియర్ నాయకులను గుర్తించి, సరైనప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి బుగ్గ రాములు



ముదిరాజ్ కు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో చోటు కల్పించాలని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆరుట్ల మాజీ సర్పంచ్ సుంకరి పండరీనాథ్ గౌడ్,మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లూరి ముత్యమయ్య,జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి,ఆరుట్ల గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంబాలపల్లి బుగ్గ రాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,ఆరుట్ల గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కావలి రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బుట్టి జంగయ్య ముదిరాజ్,ఎండి యూసుఫ్, బుట్టి కృష్ణ ముదిరాజ్, మంచాల మండలం ఎం ఆర్ ఆర్ యువ సేన అధ్యక్షుడు రావుల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా సద్గురు సాయినాథ మందిరంలో నిఘానేత్రాల ఏర్పాటు

### - ఆలయ భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకం.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** సద్గురు సాయినాథ ఏకశిలా మందిరము ఖానాపూర్ నందు గురువారం నాడు నూతనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సంఘవిద్రోహశక్తులు ఈ మధ్యకాలంలో దేవాలయాలపై చేస్తున్నటువంటి ఆకృత్యాలను అడ్డుకట్ట వేయడానికి పోలీసు శాఖ సూచనల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల దొంగతనాలు దేవాలయాల్లో జరిగేటువంటి అనేక దృష్ట శక్తుల ఆకృత్యాలను అడ్డుకోవడానికి వీలవుతుందని ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర సింగ్ గారు తెలిపారు. ఇదేవిధంగా సీసీ కెమెరాలు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. స్వచ్ఛందంగా ప్రజలు వివిధ సంస్థలు, విద్యాసంస్థలు, కంపెనీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ సామాజిక బాధ్యతగా పోలీసు శాఖకు సహకరించి ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతల నిర్వహణలో సహకరించాలని ఆయన కోరారు. ఈసందర్భం గా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సద్గురు సాయినాధుని ఆలయ చైర్మన్ వేణుగోపాలరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో మందిర నిర్వాహకులు ఆముదాల యాదగిరి, డొంకెన్ గోపి గౌడ్, ప్రేమ లత, ఏఎస్ఐ జంగయ్య, భద్రమోని శ్రవణ్ కుమార్, నరేష్ అజయ్, ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, బాలరాజ్, రామకృష్ణ, జెట్టి శ్రీహరి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్ మడుగు వేణుగోపాల్ రావు తెలిపారు.

# గురునానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ ఆధ్వర్యంలో

### ఉచిత హోమియో వైద్యాలయం





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** ఇబ్రహీంపట్నంలోని గురు నానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ ,హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో చుట్టు ప్రక్కల గ్రామ ప్రజల వైద్య సదుపాయం కోసం శాశ్వత ఉచిత వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇబ్రహీంపట్న ం మునిసిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి విచ్చేసి వైద్యశాలను ప్రారంభించిన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉచిత హోమియోపతిక్ వైద్యశాల ను ప్రజల సౌకర్యార్థం ప్రారంభించినం దుకు సంతోషంగా ఉందని సంఘసేవకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న గురునానక్ విద్యాసంస్థల యాజమాన్యానికి ఆమె అభినందలు తెలిపారు. సమాజంలో ఆరోగ్య సాంకేతికత, వైద్య సేవలు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, హోమియో విద్యార్థులు సంఘసేవతో పాటు మానవ దృక్పతంతో వైద్యసేవలు అందించాలని పిలుపునిస్తూ హోమియోపతిక్ చికిత్సలు అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే సామర్థ్యం ఉంటుందని స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంబంధిత వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. అతిధులుగా మునిసిపల్ కమీషనర్ రవీంద్ర సాగర్, పవన్ సాయి హాస్పిటల్ డైరెక్టర్స్ , చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ ప్రియదర్శిని ఇతర స్థానికులు పాల్గొని ప్రజల సమగ్ర ఆరోగ్యం కోసం ఈ వైద్యశాల కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.గురు నానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురు నానక్ యూనివర్సిటీ కులపతి గగన్ దీప్ సింగ్ కోహ్లీ, విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ గురు నానక్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ హెచ్ ఎస్ సైని తమ సందేశంలో యాజమాన్యం ద్వారా స్థానిక ప్రజల కోసం ఉచిత వైద్యశాలను ప్రారంభించామని ఈరోజుల్లో పేదరికం వల్ల ఎంతోమంది మందులు కొనుక్కునే పరిస్థితి లేదని, ప్రజలందరూ వైద్యసేవలను మందులను ఉచితంగా అందుకోవాలని సూచిస్తూ భవిష్యత్తు లో ఈ కార్యక్రమాన్ని ఇంకా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళతామని ఇబ్రహీంపట్నం లోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు కూడా హోమియో వైద్యాన్ని విస్తరింప చేస్తామని ప్రధానంగా దీర్ఘకాలిక పీడితులకు, చర్మ సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు, శ్వాస, గుండె, కీళ్ల సంబంధిత వ్యాధులు, స్త్రీ సంబంధిత సమస్యలు, ఇతర సాధారణ ఆరోగ్య సంబంధిత సమస్యల పట్ల చికిత్సలు అందించబడతాయని హోమియోపతిక్ వైద్యం ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తుందని ఈ వైద్యశాలలో అన్ని సేవలు ఉచితంగా అందించబడతాయి. కావున అందరికీ సులభంగా అందుబాటులో ఉంటాయని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారాలు పొందేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక బి. వై ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొని రోగులను పరీక్షించి వారికి ఉచిత మందులను ఇచ్చి సూచనలను చేయడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### - ఆర్థిక పరిస్థితి చక్కదిద్దాక తులం బంగారం ఇస్తాం.

### - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా నేడు చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, 93మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం తప్పకుండా ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం పెద్దలు 7. 19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారన్నారు. వాటిని తీర్చుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ క్రమంలో కొంత జాప్యం జరుగుతుంది తప్ప ఇచ్చిన హామీపై వెనక్కి తగ్గేదే లేదు అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం సాగు చేసినా రైతులను బోనస్ గా క్వింటాకు 500 రూపాయలు ఇస్తామన్న హామీలను అమలు చేస్తున్నాం అన్నారు. 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశాం.డిసెంబర్ నాటికి మరో 13 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్



సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహ్మా యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహ్మా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపీటీసీలు సదానందం, కాసారపు శ్రీనివాస్, ఎలినినేటి నర్సింహ్మా,గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియజ్, తహసీల్దార్ రమాకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాల్సిందే అమ్మవారికి ప్రత్యేక పూజలు :

## మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 28) :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకం గా పూజలు నిర్వహించారు. 1981 సంవత్సరం లో హయత్ నగర్ మండల తొర్రూర్ గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందారు. డిసిబి బి డైరెక్టర్గా పనిచేశాడు. మలక్పేట్ లో రెండు కార్యాలుగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇబ్రహీంపట్నం 2023 సంవత్సరంలో 40, వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. పదవి ఉన్నా లేకున్నా ఇబ్రహీంపట్నం ప్రజల కోసం, పార్టీ కార్యకర్తల కోసం పనిచేసిన నాయకుడు రంగారెడ్డి అని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ ఎమ్మెల్యే, నాయకుడిగా ఉండి సేవలందించారు. నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో రంగన్న ఉంటాడని అన్నారు. అటువంటి నాయకుడికి మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిష్టానానికి తెలియజేశారు.



# అసెంబ్లీ సమావేశాల్లోగా హాస్పిటల్ కార్మికుల జీతాలు పెంచాలి.

## - లేదంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె...

## - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్.





**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు తక్షణమే, అసెంబ్లీ సమావేశాలలోగా ప్రభుత్వ నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈరోజు జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించి పట్టించు కోకుండా వదిలేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ని సక్రమమైన పద్ధతిలో జమ చేయాలని సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న వేతనం లోంచి కూడా కాంట్రాక్టర్లు వేల రూపాయలు కాజేస్తున్నా చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని,గతంలో కూడా వేతనాలు పోరాడితేనే పెరిగాయని, పెంచుకున్న చరిత్ర ఉందని, భవిష్యత్తులోనూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ మహి, యూనియన్( సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎలీషా నాయకులు పవన్ ముస్తఫా అఖిల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ డే మిల్స్ కార్మికులకు పెండింగ్ బిల్లులు,

## వేతనాలు వెంటనే ఇవ్వాలి : సీఐటీయూ



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కోశాధికారి సి హెచ్ సరిత డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎం ఇ ఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్మికులకు 10 నెలల బిల్లులు, 5 నెలల వేతనాలు గుడ్ల డబ్బులు 5 నెలలవి రావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2400 మంది కార్మికులు పనిచేస్తున్నరని అన్నారు. నెలల తరబడి కార్మికులు బిల్లులు వేతనాలు సకాలంలో రాకపోయినా అప్పులు చేసి వంటలు చేసిపెడుతున్నామని అన్నారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు ఇవ్వకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేసి వండి పెడుతున్న భోజనం బిల్లులే ఇవ్వకపోవడంతో అప్పులు చేసి పెట్టి ఇబ్బందుల పాలవుతుంటే ఇప్పుడు జావ కాసి పోయాలని వత్తిడి తెస్తున్నారని అన్నారు. అదనంగా జావ కాయడానికి బిల్లులు ఇస్తేనే కాసిపోస్తమని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10,000 వేతనం ఇస్తానని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టారు. ఆ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు కూడా ఇవ్వలేక పోంతుందని విమర్శించారు.పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని రెండు రోజులు మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 16,17 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వాతి, లక్ష్మమ్మ, రాజమ్మ, భారతమ్మ, పెంటమ్మ, సుగుణమ్మ, లక్ష్మాయ్యతదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికులకు బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి

## ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి జగదీష్, పెండ్యాల బ్రహ్మయ్య



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 28 ) :** రాష్ట్రవ్యాప్తంగా భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం , విద్యార్థులకు మెను చార్జీలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జై జగదీష్, పెండ్యాల బ్రహ్మయ్య అన్నారు. గురువారం యాచారం మండల విద్యాధికారి కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెట్టడం కార్మికులు అప్పులు తెచ్చి, వడ్డీ కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య, కే జంగయ్య, డి పద్మ, సుజాత, కళమ్మ, అంశమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ, కొమరమ్మ, కృష్ణవేణి, లక్ష్మమ్మ, పార్వతమ్మ, చంద్రకళ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ యు ఆర్ ఎస్,సమగ్ర శిక్ష ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ ఇస్తూ రెగ్యులర్ చేయాలి

## - టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షుడు ఎండి అజ్మత్ ఖాన్.




**మంచాల,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో, యు ఆర్ ఎస్, సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే ఇస్తూ వారి సర్వీసులను రెగ్యులర్ చేయాలని టి ఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు ఎమ్. డి. అజ్మత్ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల ఉద్యోగులు ఉపాధ్యాయులు శ్రమ దోపిడికి గురి అవుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం నాడు కస్తూరి బా గాంధి బాలికా విద్యాలయము మంచాలలో కేజీబీవీ ఉపాద్యాయులు సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారికి సంఘీ భావంగా యుటిఎఫ్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమములో మంచాల మండల ప్రధాన కార్యదర్శి తు ల్జారాం, మండల ఉపాధ్యక్షుడు మండల యాదయ్యా, కేజీబీవీ విద్యాలయాల రాష్ట్ర కమిటీ సభ్యులు విశారద, మంచాల కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** మంచాల మండల జాపాల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జాపాల గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో పూలేవిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలహక్కులు మహిళలకు విద్యా అవకాశము కల్పించి సామాజిక అసమానతలమీద అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం ఆలుపెరుగని పోరాటం చేసి అంటరానితనం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక దార్శానికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాపాల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్, దశరథ ముదిరాజ్,నోముల జంగయ్య,భీమయ్య, కృష్ణ,భాస్కర్,సత్యం,బి ఆర్ ఎస్ నాయకులు బకున చంద్రకాంత్,సతీష్, పద్మా రెడ్డి, జంగయ్య,సిపిఎం నాయకులు పాపిరెడ్డి, సిపిఐ నాయకులు శ్రీశైలం యాదవ్, గ్రామస్తులు బాలరాజు, సాయిలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ దరఖాస్తులు స్వీకరించి వెంటనే పెన్షన్లు అందించాలి :

## - అన్నెపర్తి యాదగిరి



**చండూర్ నవంబర్ 28 (శాసనసభ న్యూస్):** గత రెండు సంవత్సరాలుగా కొత్త పెన్షన్ లు ఇవ్వడం లేదని, కొన్ని దరఖాస్తులు స్వీకరించినా ప్రభుత్వ ఆమోదం లేకపోవడంతో కొత్తవారికి పెన్షన్ మంజూరు కావడం లేదని, వెంటనే దరఖాస్తులు స్వీకరించి పెన్షన్లు అందించాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి డిమాండ్ చేశారు. అనేక మంది వృద్దులు అరవై ఏండ్లు దాటి, ఆదుకునే దిక్కులేక, ఎటువంటి ఆసరా లేక నరకయాతన పడుతున్నారని, వికలాంగులు, మానసిక స్థితి బాలేనివారు అనేకమంది ప్రాణాలు పోతున్నా పట్టించుకొనే నాధుడు లేడని వాపోయారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా ఎన్నికల హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని, ఆరు గ్యారంటీలు, అరవై ఆరు మోసాలు, 420 హామీలతో సబ్బండ వర్గాలను కల్లబొల్లి మాటలతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. డిసెంబర్ 9న నాలుగు వేలు పెన్షన్ అనివేళ్ళు చూపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు రెండు వేలు కూడా ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే పెన్షన్ లపై నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇదే అంశంపై భాధితులతో కలిసి బిజెపి ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

# సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి.

## - సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు పి జగన్.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఇబ్రహీంపట్నం మండల 9వ మహాసభలు డిసెంబర్ 1వ తేదీన బొంగ్లూర్ గేట్ కళ్యాం జంగారెడ్డి గార్డెన్స్ లో జరుగనున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యవర్గ సభ్యులు పి జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల, కార్మికులు, కర్షకుల సమస్యలపై నిరంతరం సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ మండలంలో భూమి పోరాటాలు ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహించి ఎంతోమంది పేదలకు భూమి ఇంటి స్థలాలు పంచిన చరిత్ర సిపిఎం ది, ప్రభుత్వాల నిర్లక్ష్యం,నియంతృత్వ విధానాల మూలంగా నేటికీ పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఈ మహాసభల్లో ప్రజలు రైతులు కార్మికులు వృత్తిదారులు నిరుద్యోగుల సమస్యలు చర్చించి వాటిపై భవిష్యత్తు పోరాటాలు రూపొందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రజలందరూ ఈ మహాసభల జయప్రదానికై సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి వెలకట్టలేనిది

## - బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కానుగుల మహేష్



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ అన్నారు.గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోలో బి ఆర్ ఎస్ నాయకులు భర్తకి రాజు చింతకింది జంగయ్య,నిట్టు మహేష్,చందు కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉసేన్,పుష్ప,నాగమ్మ, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.ఈ మార్పులకు అనుగుణంగా పరీక్షలు జరిగే సమయంలో విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్ షీట్స్‌లోనూ ప్రభుత్వం మార్పులు చేసింది. ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టులకు 12 పేజీల ఆన్సర్ బుక్‌లెట్స్ ఇవ్వనుంది. మిగతా సబ్జెక్టులకు 24 పేజీల ఆన్సర్ బుక్‌లెట్స్‌ను ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

## మా పనితీరును కేంద్ర మంత్రులే మెచ్చుకుంటున్నారు..



**శాసనసభ / హైదరాబాద్ :** ఢిల్లీలో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొన్న అనంతరం తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో అభివృద్ధిని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ నేతలకు సిగ్గు ఉండాలని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎంపీల అటెండెన్స్ కూడా రాజ్యసభలో కనిపించడం లేదని తెలిపారు. పదేళ్ళలో బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రమంత్రులను కలిసిందిలేదు.. తీసుకొచ్చింది లేదని ఆరోపించారు. తమ పనితీరును కేంద్ర మంత్రులే మెచ్చుకుంటున్నారని ఎంపీ అనిల్ కుమార్ అన్నారు. 2026లో "ఖేలో ఇండియా" తెలంగాణలో జరగబోతున్నాయన్నారు. కేటీఆర్ భజన మండలి 10 ఏళ్లలో కేంద్రం నుంచి ఏమి తెచ్చిందో చెప్పాలని పేర్కొన్నారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని ఆరోపించారు.ఎంపీ కావ్య మాట్లాడుతూ.. వరంగల్ ప్రజల కల కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. వరంగల్ ప్రజల కల కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ.. దీని కోసం సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వచ్చి ప్రధానిని కోరారని ఎంపీ కావ్య అన్నారు. రేవంత్ రెడ్డి కృషివల్లనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది.. 2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని రైల్వే ఉన్నతాధికారులు చెప్పారని పేర్కొన్నారు. తొలుత రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రం ఇచ్చారు.. తర్వాత దాన్ని రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ అన్నారు.. ఇప్పుడు పూర్తిగా "వందే భారత్ కోచ్" లు కూడా తయారుచేసేలా ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఎంపీ తెలిపారు. ఇందుకు మరో 200 ఎకరాల స్థలం కావాలని కేంద్రం కోరింది.. రాష్ట్రం సిద్ధంగా ఉందని అన్నారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ విభజన హామీగా ఉన్న కోచ్ ఫ్యాక్టరీ గురించి కేంద్రంపై ఒత్తిడి చేయలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పదే పదే కేంద్రం వెంటపడి సాధించారు.. అందుకే 28 సార్లు ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చారని తెలిపారు. ఎంపీ రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమస్యలపై బీజేపీ ఎంపీలను కలుపుకొని వెళతాం, తప్పేమీ లేదని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు, ఎన్నికలు అయ్యాక అభివృద్ధే తమ లక్ష్యం అని తెలిపారు. బీజేపీ ఎంపీల సహాయం ఖచ్చితంగా తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమకు సమస్యేమీ లేదని.. రాష్ట్ర అవసరాల కోసం నిరభ్యంతరంగా రమ్మని స్వయంగా రాజ్‌నాథ్ సింగ్ అన్నారని ఎంపీ రఘురామ రెడ్డి తెలిపారు.

## కుల సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసుకున్న సీఎం..



**శాసనసభ / హైదరాబాద్ :** కుల సర్వేలో భాగంగా ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు నమోదు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్, అధికారులు నమోదు చేసుకున్నారు.హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు సీఎం. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని అధికారులను ఆరా తీశారు సీఎం. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఖచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. వీలయినంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే బుధవారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 95 శాతం పూర్తయింది. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,18,02,726 నివాసాలను గుర్తించారు. బుధవారం నాటికి 1,10,98,360 నివాసాలలో సమాచార సేకరణ పూర్తవగా.. కేవలం 7,04,366 నివాసాల సర్వే సమాచారాన్ని మాత్రమే సేకరించాల్సి ఉంది. సేకరించిన వివరాలను అధికారులు కంప్యూటరీకరించడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకొంటూ వేగవంతంగా సమాచారాన్ని కంప్యూటరీకరిస్తున్నారు. ఈ ప్రక్రియనంతా సంబంధిత ఉన్నతాధికారులు నేరుగా పర్యవేక్షిస్తున్నారు.

## కస్తూర్బాగాంధి బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

### - విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

### - ఎమ్మెల్యే బాలు నాయక్.







**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** చింతపల్లి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం నాడు అకస్మితకంగా తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. విద్యార్థులకు మధ్యాహ్నం భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని విద్యార్థులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్నిస్తుందని తెలిపారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహ్మ యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహ్మ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,ఆంధ్ర రాజేష్,మాజి ఎంపీటీసీ సదానందం, గోవింద్ రవి,ఓరుగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓం శ్రీ స్వామియేయ్...శరణమయ్యప్ప

### - బీసీ కాలనీలో గురు స్వామి చెనమోని రాములుచే అయ్యప్ప అభిషేక పూజ.

### - పూజకు హాజరైన స్వాములు, భక్తులు





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** కార్తీక మాసం నుంచి మకర సంక్రాంతి వరకు అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప మాల వేసుకుని 41 రోజులు పాటు కఠినమైన నియమ నిష్ఠలతో దీక్షను కొనసాగిస్తారు. ఈ దీక్షలో నియమాలకు చాలా ప్రాధాన్యత ఇస్తారు. వీటికి శాస్త్ర పరంగానే కాదు వారి ఆరోగ్యపరంగా కూడా నియమాలను రూపొందించారు. హర హర సుతన. స్వామియే శరణం ఆయప్ప శరణం శరణం అంటూ అయ్యప్ప స్వామి శరణు గోషతో మార్మోగిన బీసీ కాలనీ. చింతపల్లి బీసీ కాలనీలోని ఎల్లంకి శ్రీను తనయుడు వంశి అయ్యప్ప కన్నె స్వామి స్వగృహంలో గురువారం రాత్రి అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాన్ని గురు స్వామి చెనమోని రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించి,స్వామివారిని ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేశారు. గురుస్వామి చెనమోని రాములు పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం, స్వామి వారిపైన భజన, భక్తి గీతాలు ఆలపించి తన్మయత్వం పొందారు. స్వామి వారికి ముగింపు, మంగళ హారతులు అందజేశారు. అనంతరం స్వాములకు అల్పాహార బిక్షను ఏర్పాటు చేసిన ఎల్లంకి శ్రీను కుటుంబానికి అల్పాహార దాత సుఖీభవ అని ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో మీరు,మీ కుటుంబ సభ్యులందరూ కుడా ఆయురారోగ్యాలు తో పాటు సుఖ సంతోషాలతో,సిరి సంపదలు సిద్ధించాలని అందరికీ దేవ దేవుడు అయినటువంటి పరమశివుడు, హరిహర సుతుని అయ్యప్ప ను వెడుక్కొన్నట్లు ఆయన తెలియజేశారు. అయ్యప్ప పూజకు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, కాలనీవాసులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నాం కానీ, చెప్పుకోలేకపోతున్నాం..

**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నాం కానీ చెప్పుకోలేకపోతున్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజా సంక్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు.గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అధ్యక్షతన గ్రాడ్యుయేట్, టీచర్, ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. రాష్ట్రంలో పేదవాడికి ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లలో చేసిన అభివృద్ధిని కేవలం ఏడాదిలోనే ఎక్కువ చేసామన్నారు. పదేళ్లలో 50,000 ఉద్యోగాలు ఇస్తే 9 నెలల్లో 45వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించామన్నారు.200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గ్యాస్ సిలిండర్ రూ. 500 కే ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నాం కానీ చెప్పుకోలేకపోతున్నామన్నారు. ప్రజా



సంక్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు.మరోవైపు ఇంచార్జ్ దీపదాస్ మున్షి మాట్లాడుతూ.. సమాజ సంక్షేమం కోసం బ్రిటిష్ పరిపాలనలో పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే.. సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలోని బలహీన వర్గాల వర్గాల కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే అని తెలిపారు. మహిళల విద్యా సంస్థలు ఏర్పాటు కోసం విజయంగా కృషి చేశారన్నారు. జ్యోతిరావు పూలే మార్గదర్శకంలో ప్రధాని నరేంద్ర మోడీ కేసీఆర్, కేటీఆర్ ఆచరించలేదన్నారు. కేవలం రాహుల్ గాంధీ ఆలోచించారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకే కుల జన గణన ప్రారంభమైందన్నారు.

## వీటి నగర్ వ్యవసాయ మార్కెట్లో మడిగెలు,ప్రారంభించిన ఎమ్మెల్యే



**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. రైతులు, వ్యాపారస్తుల సౌలభ్యం కోసం వీటి నగర్ వ్యవసాయ మార్కెట్లో నిర్మించిన మడిగెలను, గురువారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఏకకాలంలో 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్లో 100 కేవీ విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని తప్పక నెరవేరుస్తుందని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ వెంకటేశ్వర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ నక్క. శ్రీనివాస్ యాదవ్ ,మాజీ ఎంపీపీ. కొండూరు.భవాని పవన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, కూరగాయల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు కేశగొని. రవి గౌడ్, గౌరవ అధ్యక్షులు రామిని నగేష్ , వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీపాద వేణు కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల. నాగభూషణం, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, ఎరుకల .వెంకటయ్య గౌడ్ ,మద్దెల. కృష్ణ, నర్సిరెడ్డి, లోహిత్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై మంత్రి కీలక ప్రకటన..



**శాసనసభ / హైదరాబాద్ :** నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు. త్వరలో రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం.. మిగతా రుణమాఫీ ఈ నెల 30న చేస్తామన్నారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో కులగణనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. కులగణన నివేదికపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరుపుతామని చెప్పారు.త్వరలో నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పాలనను ప్రధాని విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో 500 రూపాయలకు సిలిండర్ ఎందుకు ఇవ్వడం లేదో ప్రధాని చెప్పాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తాం.. కానీ రాజకీయంగా కొట్లాడుతామని పేర్కొన్నారు.జనవరి చివరి నాటికి హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి విస్తరణ టెండర్ ప్రక్రియ ముగుస్తుంది.. ట్రిపుల్ ఆర్ శంకుస్థాపనకు ప్రధానిని లేదా నితిన్ గడ్కరిని ఆహ్వానిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ శాసన సభ పక్ష నాయకుడు ఎవరో చెప్తే.. వాళ్లకే నేను సమాధానం చెప్తానన్నారు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు వస్తే ఆయనతో నేను కూడా కలిసి వెళ్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దు.. మంత్రి పొన్నం ఆగ్రహం..



**శాసనసభ / హైదరాబాద్ :** విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దని, విద్యార్థి నాయకుడిగా సమస్యలపై అవగాహన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇవాళ సిద్దిపేటలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. జ్యోతిబాపూలే గురుకులాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. కిచెన్, ఆహార పదార్థాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ గురుకులాలు, హాస్టళ్లలో గతం కంటే మెరుగైన విధంగా వసతులు ఉన్నాయని తెలిపారు. గురుకులాలు, హాస్టళ్ళ పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్లు ,అడిషనల్ కలెక్టర్ లు శాఖల అధికారులతో కమిటీ వేస్తున్నామన్నారు. అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి సందర్శించడం నివేదిక రూపొందించడం లాంటివి చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఫుడ్ పాయిజన్ అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కాస్మాటిక్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఏమైనా సూచనలు చేయాలంటే చేయండి అంతేకానీ.. విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దన్నారు. విద్యార్థి నాయకుడిగా నాకు సమస్యలపై అవగాహన ఉందని మంత్రి తెలిపారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
శాసనసభ
తెలుగు దినపత్రిక
శుక్రవారం 29 నవంబర్ - 2024

# ప్రియమైన హైరానా... మొదలాయే నీ వలనా



కథానాయకుడు రామ్‌చరణ్.. దర్శకుడు శంకర్ కలయికలో రూపొందిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. దిల్‌రాజు నిర్మించారు. కియారా కథానాయిక. అంజలి, ఎస్.జె సూర్య, శ్రీకాంత్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా గురువారం ఈ చిత్ర మూడో గీతాన్ని విడుదల చేశారు. "నానా హైరానా.. ప్రియమైన హైరానా..మొదలాయే నాలోనా లలనా నీ వలనా" అంటూ సాగిన ఈ మెలోడీ గీతానికి తమన్ స్వరాలు సమకూర్చగా.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యమందించారు. కార్తిక్, శ్రేయా ఘోషల్ సంయుక్తంగా ఆలపించారు. బోస్కో మార్టిన్ నృత్య దర్శకత్వం వహించారు."రోమాలన్నీ నేడు మన ప్రేమకు జెండాలాయే.. ఏమాయ మరి ఏమో నర నరము నైలు నదాయే" అంటూ పాటలో వినిపించిన సాహిత్యం ఆకట్టుకుంది. ఇందులో చరణ్ విభిన్నమైన హెయిర్ స్టైల్స్‌తో కనిపించిన తీరు.. కియారాతో ఆయన కెమిస్ట్రీ, వాళ్లిద్దరూ వేసిన స్టెప్పులు, పాట విజువల్స్ అన్నీ ఆకర్షణగా నిలిచాయి. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ సినిమాలో రామ్‌చరణ్ మూడు భిన్న కోణాలున్న పాత్రల్లో కనువిందు చేయనున్నారు.

# వీరమల్లు ముగింపు సన్నాహాలు



ఈ వేసవిలో 'హరి హర వీరమల్లు'గా సినీప్రియుల్ని అలరించనున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఏఎం రత్నం సమర్పిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు.ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా సెట్‌లోకి పవన్ అడుగు పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ ఆఖరి షెడ్యూల్ విజయవాడలో ఈ వారాంతం నుంచి మొదలు కానుంది. దీనిలో భాగంగా పవన్‌పై అత్యంత కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నారు దర్శకుడు జ్యోతికృష్ణ. ఇందులో దాదాపు 200మంది ఆర్టిస్టులు కూడా పాల్గొననున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.చారిత్రక అంశాలతో ముడిపడి ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో పవన్ శక్తిమంతమైన యోధుడిగా కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా తెరపైకి రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మార్చి 28న విడుదల కానుంది. దీంట్లో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, నాజర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ గిఫ్ట్.. ఏమిచ్చారంటే?




అల్లు అర్జున్ , విజయ్ దేవరకొండ .. తమదైన స్టైల్‌తో క్రేజ్ సంపాదించుకున్న హీరోలు. ఇద్దరూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఒకరిపై మరొకరు తమ అభిమానాన్ని చాటుకున్నారు.తన 'రౌడీ' బ్రాండ్ కలెక్షన్స్ నుంచి బన్నీకి విజయ్ ఇప్పటికే పలు డ్రెస్సులు ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా బన్నీ కోసం విజయ్ మరో కానుక పంపారు. 'పుష్ప' పేరుతో కూడిన టీ షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు" అని బన్నీ పేర్కొన్నారు. "లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయి" అని విజయ్ రిప్లై ఇచ్చారు.అఫీషియల్.. 'పుష్ప2' రన్‌టైమ్ ఇదే.. అత్యధిక నిడివి గల తెలుగు చిత్రాలివే!అల్లు అర్జున్ నటించిన తాజా చిత్రం 'పుష్ప 2' 2 డిసెంబరు 5న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆ సినిమా పేరును ప్రత్యేకంగా డిజైన్ చేయించిన విజయ్.. బన్నీకి పంపించారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన 'పుష్ప 2' ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. రోజుల వ్యవధిలోనే పలు ప్రముఖ నగరాల్లో నిర్వహిస్తున్న ఈవెంట్స్‌లో పాల్గొంటున్నారు. ఇప్పటికే పట్నా, చెన్నై, కోచిలో పర్యటించిన ఆయన.. శుక్రవారం ముంబయిలో ప్రెస్‌మీట్‌కు హాజరుకానున్నారు. విజయ్ 12 (వర్కింగ్ టైటిల్) కోసం వర్క్ చేస్తున్నారు. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఆ సినిమా రూపొందుతోంది.

# ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే బచ్చల మల్లి



"నా కెరీర్‌లో 'గమ్యం', 'నాంది' తదితర కొన్ని సినిమాలు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయాయి. ఆ జాబితాలో 'బచ్చలమల్లి' చేరడం ఖాయం.'నాంది' చేస్తున్నప్పుడు ఎంత సంతోషంగా ఉండేదో, ఈ సినిమా ప్రయాణం కూడా అంత సంతృప్తినిచ్చింది" అన్నారు అల్లరి నరేశ్. ఆయన కథానాయకుడిగా, సుబ్బు మంగదేవి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'బచ్చలమల్లి'. అమృత అయ్యర్ కథానాయిక. హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు.డిసెంబరు 20న రానుందీ చిత్రం. గురువారం హైదరాబాద్‌లో టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. వేడుకని ఉద్దేశించి అల్లరి నరేశ్ మాట్లాడుతూ "మూడేళ్ల ప్రయాణం ఈ సినిమా. దర్శకుడు ఈ కథని ఎంత బాగా చెప్పారో, అంత బాగా సినిమాని తెరకెక్కించారు.నేను ఎక్కడా హీరోలా కనిపించను, పాత్రే కనిపిస్తుంది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ ఇది. నరేశ్ సీరియస్ సినిమాలే చేస్తున్నాడు, కామెడీ సినిమాలు చేయడం లేదని కొద్దిమంది అంటున్నారు. అలాంటిదేమీ లేదు.కంటెంట్, కామెడీ... ఈ రెండూ ఉన్న సినిమాలే చేస్తా" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "కరోనా సమయంలో ఆస్పత్రిలో ఉన్న మా అమ్మని చూడ్డానికి సరైన సమయంలో వెళ్లలేకపోయా. వెళ్లేటప్పటికి అదే చివరి చూపు అయింది.జీవితంలో సరిదిద్దుకోలేని తప్పు చేయకూడదని అప్పుడే అనిపించింది. అది నా మనసుకు బలంగా తాకింది. ఇలాంటి అంశం మీద నిజాయతీగా ఓ కథ చెప్పాలనిపించే ఈ సినిమా చేశా. నన్ను మొదట ప్రోత్సహించిన వ్యక్తి అల్లరి నరేశ్.ఆయన లేకపోతే ఈ పాత్ర లేదు. నేను ఎలా చేయమంటే అలా చేశారు. అమృత అయ్యర్ పోషించిన... కావేరి పాత్రకీ అందరూ కనెక్ట్ అవుతారు" అన్నారు.నిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ "ఈ కథ విన్నప్పుడు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఎంతో ప్రేమించి చేసిన సినిమా. నరేశ్ కెరీర్‌లో ఇదొక ఉత్తమ చిత్రం అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు ప్రసాద్ బెహరా, ఛాయాగ్రాహకుడు రిచర్డ్, ఎడిటర్ ఛోటా కె.ప్రసాద్, కళా దర్శకుడు బ్రహ్మ కడలి, స్క్రీన్‌ప్లే రచయిత మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆ విషయంలో నాకేం బాధలేదు.. సూర్య భాయ్ మాటలే స్ఫూర్తి: ఉర్విల్ పటేల్



ఉర్విల్ పటేల్ ఇప్పుడు భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారిన ఆటగాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో రికార్డు శతకం (28 బంతుల్లో) సాధించాడు.అయితే, దానికంటే ముందు ఐపీఎల్ వేలంలో ఎవరూ అతడిని తీసుకోకపోవడంతో వార్తల్లో నిలిచాడు. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఉర్విల్ పటేల్ ఈసారి మాత్రం అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. సంవత్సరం కిందట విజయ్ హజారే ట్రోఫీలోనూ 41 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. దీంతో గుజరాత్ తీసుకుంది. అయితే, ఇప్పుడు జీటీ కూడా ఆసక్తి చూపించలేదు. తనను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయకపోవడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉర్విల్ పటేల్ స్పందించాడు."నేను వేలంలో ఏదొక ధరకు సేల్ అవుతానని భావించా. కానీ, అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, నా ఆట పట్ల నేను చాలా సంతృప్తిగా ఉన్నా. ఇలాగే ముందుకు సాగిపోతా. మెగా వేలం పూర్తిగా చూశా. ఎప్పుడైతే నేను అన్‌సోల్డ్‌గా మిగిలిపోయానో.. దానిని అక్కడికే వదిలేశా. నా దృష్టిని మ్యాచ్‌వైపు మళ్లించా. వేలంపై నేనేమీ నిరుత్సాహంగా లేను. అది నా చేతుల్లో లేని వ్యవహారం" అని ఉర్విల్ వెల్లడించాడు."గత సీజన్ సమయంలో సూర్య భాయ్‌ను కలిశా. నేరుగా అతడి వద్దకు వెళ్లి మాట్లాడా. సూర్య కూడా చాలా ఆప్యాయంగా పలకరించాడు. నా భుజం మీద చేతులు వేసి మాట్లాడాడు. పద వెళ్లి మాట్లాడుకుందామన్నాడు. అప్పుడు బ్యాటింగ్‌కు సంబంధించి చాలా సూచనలు ఇచ్చాడు. 'నిర్భయంగా ఆడటం నేర్చుకో. బంతిపై దృష్టిపెట్టు. ముందు బౌలర్ యాక్షన్‌ను గమనించు. బంతిని ఎలా రిలీజ్ చేస్తున్నాడనేది పట్టేస్తే షాట్లు ఆడటం చాలా సులువు. ఎప్పుడూ ఆత్మవిశ్వాసంతో క్రీజ్‌లోకి వెళ్లాలి. మనమీద మనకు నమ్మకం ఉంటే ఫలితం కూడా సానుకూలంగా వస్తుంది' ఇవీ సూర్య భాయ్ చెప్పిన మాటలు. నేనెప్పుడూ మ్యాచ్ ఆడేందుకు క్రీజ్‌లోకి వచ్చినా ఈ మాటలను గుర్తు చేసుకుంటూనే ఉంటా. అవి నాపై అంతటి ప్రభావం చూపించాయి. బౌలర్ ఎవరనే విషయాన్ని పక్కన పెట్టేసి దూకుడుగా ఆడేందుకు స్ఫూర్తిగా నిలిచాయి" అని ఉర్విల్ పటేల్ వ్యాఖ్యానించాడు.

# షమీకి బీసీసీఐ డెడ్‌లైన్.. ఆ రెండింట్లో పాస్ అయితేనే!



భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ పునరాగమనంపై రోజుకో వార్త బయటకొస్తోంది. రెండో టెస్టు నాటికి అతడు ఆసీస్‌కు చేరుకుంటాడని అందరూ భావించారు.రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేయడంతో వచ్చేస్తాడని ఊహించారు. కానీ, బీసీసీఐ మాత్రం స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు. ఆసీస్‌కు ఇప్పుడే పంపించడం లేదంటూ వార్తలు వచ్చాయి. తాజాగా మరో కథనం ప్రచారంలోకి వచ్చింది. షమీకి బీసీసీఐ రెండు కండీషన్లు పెట్టిందని.. డెడ్‌లైన్‌లోగా వాటిని అందుకొంటేనే ఆసీస్ ఫ్లైట్ ఎక్కే అవకాశం ఉంది."బీసీసీఐ వైద్యబృందం షమీని నిరంతరం పర్యవేక్షిస్తోంది. అతడు ఎలా బౌలింగ్ వేస్తున్నాడనే విషయాన్ని గమనిస్తోంది. మెడికల్ టీమ్ నుంచి నిరంభ్యంతర పత్రం వస్తేనే షమీ పునరాగమనంపై బీసీసీఐ ఓ నిర్ణయానికొచ్చే అవకాశం ఉంది. రంజీ ట్రోఫీతోపాటు సయ్యద్ ముస్తాక్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచుల్లోనూ షమీ బౌలింగ్‌పై బీసీసీఐ దృష్టిపెట్టింది. కానీ, టీ20ల్లో కేవలం నాలుగు ఓవర్ల స్పెల్‌ను బట్టి అతడి ఫిట్‌నెస్‌పై నిర్ణయం తీసుకొనే అవకాశం లేదు. అతడిని పరిగణనలోకి తీసుకోవాలంటే మాత్రం రెండు విషయాల్లో పాస్ అవ్వాల్సిందే. అదికూడా డిసెంబర్ రెండో వారంలోపే సాధ్యపడాలి. ఆసీస్‌తో డిసెంబర్ 14న ప్రారంభమయ్యే మూడో టెస్టు నాటికి జట్టుతోపాటు చేరాలంటే బరువు తగ్గాలి. పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించాలి. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉంది. దానిని దృష్టిలో ఉంచుకొని సీనియర్ బౌలర్‌పై ఆందోళన లేకుండా చూడాలని బోర్డు చూస్తోంది" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.వచ్చే శనివారం, ఆదివారం భారత జట్టు ఆస్ట్రేలియా ప్రైమ్‌మినిస్టర్ %శ×%జట్టుతో వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ప్లేయర్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్‌ను కాన్‌బెర్రా పార్లమెంట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎద అందాలతో ఊచకోత కోసిన ఆషురెడ్డి

ఆషురెడ్డి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆమె ఎలా కనిపించినా అందనికే అందం అనేలా క్రేజ్ అందుకుంది.నటిగా కెరీర్ మొదలుపెట్టిన ఆషురెడ్డి, ఆ తర్వాత యాంకర్ అవతారం ఎత్తింది.పలు షోలకు హోస్ట్‌గా వ్యవహరిస్తూ తన పాపులారిటీని మరింత పెంచుకుంటోంది ఈ బ్యూటీ.అందం, టాలెంట్, వినోదంతో ప్రేక్షకులను అలరిస్తూ, తానేంటో నిరూపించుకుంటోంది.జూనియర్ సమంతగా ఆషురెడ్డి ఫుల్ పాపులారిటీని సంపాదించుకుంది. నటిగా కెరీర్ మొదలుపెట్టిన ఆషురెడ్డి, ఆ తర్వాత యాంకర్ అవతారం ఎత్తింది. "చల్ మోహన రంగా" చిత్రంలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన ఆషురెడ్డి, "బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్"అనే చిత్రంలో హీరోయిన్ గా కనిపించింది.ప్రస్తుతం "ఏ మాస్టర్ పీస్" అనే మూవీలో నటిస్తోంది. ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలైంది. ఇక రియాల్టీ షో బిగ్‌బాస్‌లో సైతం అడుగుపెట్టి తన క్రేజ్ అమాంతం పెంచుకుంది. ఇక వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో ఆషురెడ్డి చేసిన ఓ ఇంటర్వ్యూ ఎంతటి సంచలనం సృష్టించిందో అందరికి తెలిసిందే.ఆ ఇంటర్వ్యూలో ఆషురెడ్డి పాదాలను రామ్ గోపాల్ వర్మ తాకడం పెద్ద వివాదంగా మారింది. ఇక సోషల్ మీడియాలో అమ్మడు చేసే రుచ్చ అంతా ఇంతా కాదు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆషురెడ్డి ఎప్పటికప్పుడు తన వ్యక్తి విశేషాలతో, పాటు తన లేటెస్ట్ ఫొటోస్‌ను సైతం షేర్ చేస్తోందితాజాగా మరోసారి సోషల్ మీడియాలో తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను అభిమానుల ముందుంచింది.తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో ఆషురెడ్డి కుర్రాళ్ల మతి పోగొడుతుంది. రోజు రోజుకు బోల్డ్ ఫోటో షూట్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంది. అషురెడ్డి మరోసారి తన ఎద అందాలను చూపిస్తూ రెచ్చిపోయింది. బ్లూ కలర్ డ్రెస్‌తో దర్శనం ఇచ్చి అదరగొట్టింది. సెక్సీ లుక్‌లో అదిరిపోయే ఫోజులిచ్చింది. ఈ డ్రెస్‌లో ముఖ్యంగా తన ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఫోజులిచ్చింది. ఆషురెడ్డి ఫొటోషూట్‌పై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. అషురెడ్డి హీరోయిన్ ఫిగర్ అని మరొకరు కామెంట్స్ చేస్తుంటే..అందమే అసూయపడే అందం అషురెడ్డిదని మరో నెటిజన్ కామెంట్ చేశాడు. ప్రస్తుతం అషురెడ్డి షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# పంత్ - శ్రేయస్‌కు సాధ్యం కాని ఘనత.. ఐపీఎల్ వేలంలో జితేశ్ శర్మ సొంతం



ఐపీఎల్ మెగా వేలంలో భారత క్రికెటర్లకు కాసుల పంట పండిన సంగతి తెలిసిందే. అత్యధికంగా రిషభ్ పంత్ (రూ. 27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ.26.75 కోట్లు), వెంకటేశ్ అయ్యర్ (రూ. 23.75 కోట్లు) భారీ మొత్తం దక్కించుకున్నారు. ఐపీఎల్‌లోనే అత్యధిక ధర సొంతం చేసుకున్న క్రికెటర్‌గా పంత్ రికార్డు సాధించాడు. కానీ, వీరందరికీ కూడా సాధ్యపడని ఓ ఘనతను భారత యువ బ్యాటర్ జితేశ్ శర్మ అందుకోవడం గమనార్హం. పైముగ్గురు కూడా సాలరీ హైక్‌లో జితేశ్ దరిదాపుల్లోకి రారు. ఎందుకంటే ఐపీఎల్ 2025 మెగా వేలంలో జితేశ్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సొంతం చేసుకుంది. కనీస ధర రూ.కోటితో వేలంలోకి వచ్చిన జితేశ్‌ను రూ.11 కోట్లకు ఆర్సీబీ తీసుకుంది. గతంలో పంజాబ్ కింగ్స్ ఆడినప్పుడు అతడికి వచ్చిన మొత్తం రూ.20 లక్షలు మాత్రమే. ఇప్పుడు ఏకంగా 55 రెట్లు అధికంగా రూ.11కోట్లు దక్కడం విశేషం. ఐపీఎల్‌లో ఇంత భారీ మొత్తంలో సాలరీ హైక్ సాధించిన ప్లేయర్ మరొకరు లేరు.గత రెండు ఎడిషన్లలోనూ పంజాబ్ తరపున జితేశ్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారీ సిక్స్‌లు కొట్టగలిగే జితేశ్ వికెట్ కీపర్. మరోవైపు ఆర్సీబీకి దినేశ్ కార్తిక్ తర్వాత ఫినిషర్ కమ్ వికెట్ కీపర్ అవసరం చాలా వచ్చింది. ఫిల్‌సాల్ట్ ఉన్నప్పటికీ.. అతడు ఓపెనర్ కావడంతో లోయర్ ఆర్డర్‌లో జితేశ్ ప్రధాన పాత్ర పోషిస్తాడని ఆర్సీబీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందుకే, భారీగా వెచ్చించినట్లు తెలుస్తోంది. పంజాబ్‌కు వైస్ కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. శిఖర్ ధావన్, సామ్ కరన్ గైర్హాజరీలో జట్టును నడిపించిన అనుభవమూ ఉంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918